**<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ),</u>**

**<u>కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,</u>**

**<u>అమరావతి- 522237.</u>**

**ప్రచురణార్థము**

**తేదీ: 22.12.2025**

**<u>రాజధాని అమరావతిలో పర్యటించిన పద్మభూషణ్ దాజి గారు(కమలేష్ డి.పాటిల్)</u>**

ప్రజారాజధాని అమరావతిలో పద్మభూషణ్ దాజి గారు(కమలేష్ డి.పాటిల్) సోమవారం పర్యటించారు. మూడు రోజులపాటు ఏపిలో ఆయన పర్యటించనుండగా.. సోమవారం సాయంత్రం ఆయన రాయపూడి CRDA ప్రధాన కార్యాలయానికి విచ్చేశారు. కాగా దాజి గారు ప్రస్తుతం శ్రీరామ చంద్ర మిషన్ & గ్లోబల్ గైడ్ ఆఫ్ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

దాజి గారికి CRDA ప్రధాన కార్యాలయం వద్ద మొక్కలు అందజేసి రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ గారు, CRDA కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారు, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ ఐ.ఏ.ఎస్. గారు, AGICL ఎండీ SVR శ్రీనివాస్ గారు, ADCL ఛైర్‌పర్సన్ శ్రీమతి లక్ష్మి పార్థసారథి గారు, CRDA కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు గారు, ఇతర ముఖ్య అధికారులు స్వాగతం పలికారు.

అనంతరం CRDA కార్యాలయంలో ప్రస్తుతం రాజధాని అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను CRDA కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారు, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ ఐ.ఏ.ఎస్. గారు..దాజి గారికి వివరించారు. అమరావతిలో నిర్మిస్తున్న అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజిసి), సీడ్ యాక్సిస్ రహదారితో పాటు ప్రధాన రహదారులు, రిజర్వాయర్లు, రాజధాని నిర్మాణానికి భూమిలిచ్చిన రైతులకు CRDA అందజేసిన రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి, న్యాయమూర్తులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, AIS అధికారులు, ఇతర ప్రభుత్వ సిబ్బందికి వసతి సౌకర్యాలకై నిర్మిస్తున్న భవన సముదాయాల గురించి వివరించారు.

అలాగే అమరావతిలో ఇటీవల బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగిందని, ఆయా పనులు ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయని దాజ గారికి వివరించారు. అమరావతిలో వివిధ రంగాలలో పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా నవ నగరాలను నిర్మిస్తున్నామని తెలిపారు.

పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు, ప్రముఖ విద్యా, వైద్య సంస్థలకు భూములు కేటాయించగా.. VIT, SRM, అమృత విశ్వవిద్యాలయాలు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్(NID) తదితర సంస్థలు ఇప్పటికే రాజధానిలో కార్యకలాపాలు ప్రారంభించాయని స్పష్టం చేశారు. ప్రపంచస్థాయిలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి విజన్ మేరకు రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని..CRDA అధికారులు దాజ గారికి వివరించారు.

రైతుల సహకారంతో రివర్ ఫ్రంట్ అభివృద్ధి నమూనాతో, ప్రణాళికాయుత విధానంతో ప్రజారాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని, రాజధాని ప్రాంతంలో అందరికీ సమ్మిళిత వృద్ధిలో భాగస్వామ్యం కల్పించాలని, అమరావతి నగరం దినదినాభివృద్ధి చెందుతూ రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు దాజ గారు స్పష్టం చేశారు.

**కమిషనర్,**

**ఏపి సిఆర్డిఏ.**

ABN ఆంధ్రజ్యోతి

# సీఆర్డీఏ కార్యాలయానికి రామచంద్ర మిషన్ ప్రెసిడెంట్



కమలేష్ డి.పటేల్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి నారాయణ

తుళ్లూరు, (రాయపూడి) డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయానికి శ్రీరామచంద్ర మిషన్ ప్రెసిడెంట్ కమలేష్ డి.పటేల్ సోమవారం విచ్చేశారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆయనకు సాదర స్వాగతం పలికారు. హైదరాబాద్ శివార్లలో కన్హా శాంతి వనాన్ని పటేల్ నిర్వహిస్తున్నారు. అమరావతి నిర్మాణంపై సీఆర్డీఏ అడిషనల్ కమీషనర్ భార్గవతేజ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అమరావతిలో జీవ వైవిధ్యం పర్యావరణ కార్యక్రమాలపై కమలేష్ డి.పటేల్ అధికారులు, మంత్రి నారాయణతో చర్చించారు. ఆశ్రమ సందర్శనకు రావాల్సిందిగా మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమీషనర్ కె.కన్నబాబు, ఏడీసీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారధిని కమలేష్ పటేల్ ఆహ్వానించారు.

23/12/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com